జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
సోమవారం 21-4-2025 పేజీలు : 5

జగిత్యాల, ఏప్రిల్ 20: పాఠశాలలు తెరిచే సమయానికి విద్యార్థుల చేతికి పాఠ్యపుస్తకాలు వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తీసుకుంటున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా గత యేడాది కాంగ్రెస్ సర్కారు అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేసింది. పాఠశాలలు తిరిగి ప్రారంభమయ్యే వరకు కనీస మౌలిక వసతుల కల్పన ఏర్పాటులో భాగంగా మూత్రశాలలు, మరుగుదొడ్లు, తాగునీటి వసతి, విద్యుత్ వంటి మరమ్మతులు చేపట్టనున్నారు. విద్యార్థులకు అవసరమైన యూనిఫాంలు సకాలంలో అందించేందుకు ఇప్పటికే పిల్లల దుస్తుల కొలతలు తీసుకున్నారు. ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్కులు, వర్క్ బుక్కులు పాఠశాలల ప్రారంభం నాటికి పంపిణీ చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. జగిత్యాల జిల్లాకు ఎంత మేర అవసరమవుతాయో ఇప్పటికే విద్యా శాఖ అధికారులు రాష్ట్ర ఉన్నతాధికారులకు నివేదించారు. వాటిని దశల వారీగా రాష్ట్ర అధికారులు పంపించే ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా మొదటి విడత పుస్తకాలు జిల్లాకు చేరుకున్నాయి. జిల్లా వ్యాప్తంగా యూడైస్ ఆధారంగా ఒక్కో విద్యార్థికి తరగతిని బట్టి 5 నుంచి 11 పుస్తకాలు అవసరమవుతాయి. 2023-24 యూడైస్ ప్రకారం జిల్లాలో 853 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా 85,368 మంది విద్యార్థులున్నారు. వీరందరికీ సుమారు 3,86,406 పాఠ్యపుస్తకాలు అవసరమవుతాయన్న అంచనాతో జిల్లా విద్యాశాఖాధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపారు. ఇందులో ఒకటో తరగతి పుస్తకాలు 12,180, రెండో తరగతి 12,220, మూడో తరగతి 16,360, నాలుగో తరగతి 16,870, ఐదో తరగతి 28,180 పుస్తకాలు అవసరమున్నాయి. ఆరో తరగతి 46,460 పుస్తకాలు, ఏడో తరగతి 48,000, ఎనిమిదో తరగతి 58,570, తొమ్మిదో తరగతి 71,940, పదో తరగతి 75,880 పుస్తకాలు అవసరం అవుతాయని అంచనా వేశారు.



# పాఠ్య పుస్తకాలు వస్తున్నాయి..

- జిల్లాకు కావాల్సినవి 3,86,406 - గోదాంకు చేరుకున్న 44,190 పుస్తకాలు - బడులు తెరిచే నాటికి పూర్తిగా అందుబాటులోకి - బరువు తగ్గించి ముద్రణ



# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే విజయ రమణారావు

5 లో..

# ఆపరేషన్ కగార్' ని నిలిపివేయండి

సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ 20: నక్సల్స్ సమస్యను శాంతిభద్రతల సమస్యగా చూసినంత అమిత్ షా చెప్పినట్లు 2026 మార్చి చివరికే కాకుండా మరో వందేళ్లకు కూడా సమగ్ర పరిష్కారం చేయడం ప్రభుత్వాలకు సాధ్యం కాదనీ, దాన్ని రాజకీయ, ఆర్థిక, సామాజిక సమస్యగా గుర్తించితేనే సరైన పరిష్కారం లభిస్తుందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు పేర్కొన్నారు.



5 లో..

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి



**కోనరావుపేట:ఏప్రిల్.20 (ప్రజాజ్యోతి):** విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని సెస్ వైస్‌చైర్మన్ దేవరకొండ తిరుపతి అన్నారు. కోనరావుపేట మండలం కనగర్తిలో వ్యవసాయ క్షేత్రాల వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్‌ట్రాన్స ఫార్మర్ను ఆదివారం ప్రారంబించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో లోవోల్టేజీసమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. రైతులు తమ విద్యుత్ సంబంద సమస్యలను తెలిపితే వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ లైన్‌ఇన్స్పెక్టర్ వైకుంఠం, రైతులు పాల్గొన్నారు.

## చొప్పదండి చర్చిలో ఘనంగా ఈస్టర్ పండగ



**చొప్పదండి, ఏప్రిల్ 20 ( ప్రజాజ్యోతి):** చొప్పదండి లోని హెూలీ షాలోమ్ చర్చి లో ఆదివారం ఈస్టర్ పండుగ దైవరాధన ఘనంగా జరుపుకున్నారు .బిషప్ డా. గుండేటి శాంతి కుమార్ దైవోపదేశము బోధించారు. 2000 సంవత్సరాల క్రితం సర్వ మానవాళి పాప విమోచన కొరకు ఏసు సిలువలో తన ప్రాణం పెట్టి మరణించాడని, తిరిగి మూడవ రోజు సజీవుడై లేచాడని తెలిపారు. తనపై విశ్వాసముంచిన అందరిని పాపమునుండి రక్షించి ఆశీర్వదిస్తాడని అన్నారు. ప్రజలందరూ ప్రేమ కలిగి జీవించాలని, అందులోనే నిజమైన సంతోషము ఉందని చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ మార్కెట్ స్థలం ఉపయోగానికి అనుమతి



**చొప్పదండి ,ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి):** చొప్పదండి వ్యవసాయ మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రం రైతులు తీసుకొచ్చిన వరి కుప్పలతో నిండిపోతున్నాయి. పక్కనే ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్టులో ఉన్న ఖాళీ స్థలాన్ని తాత్కాలికంగా వాడుకోవడానికి మార్కెట్ ఛైర్మన్ కొత్తూరి మహేష్ ఆధ్వర్యంలో రైతులు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకెల్లారు. ఎమ్మెల్యే వెంటనే జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తో చరవాణిలో మాట్లాడి రైతుల సౌకర్యార్థం స్థలం కేటాయించాలని కోరగా సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం మార్కెట్ పాలకవర్గ సభ్యులతో మున్సిపల్ కమిషనర్ నాగరాజు అట్టి స్థలాన్ని పరిశీలించి రైతుల సౌకర్యార్థం వినియోగంలోకి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కొండగట్టు ఉత్సవ కమిటీ ఛైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, మార్కెట్ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, సొసైటీ కార్యదర్శి తిరుపతి రెడ్డి, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కడారి శంకర్, గుర్రం రమేష్ గౌడ్, మావురపు రాములు, పెరుమాండ్ల రవి, ఈర్ల స్వామి, పత్తిపాక నరేశ్, పెద్ది రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మరణం మీద విజయం సాధించిన చూపు

**- నేత్రదానం చేసిన సంపత్ కుటుంబానికి అభినందనలు**





**రామగిరి, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి):** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బేగంపేటకు చెందిన చిప్ప సంపత్ (37) గుండెపోటుతో అకాలంగా మృతి చెందాడు. కానీ ఆయన చూపు మాత్రం ఈ లోకాన్ని తిలకిస్తోంది. తీవ్ర విషాదంలో కూడా మానవత్వాన్ని చాటుతూ, సంపత్ కుటుంబం నేత్రదానంతో ఇద్దరికి చూపును అందజేసింది. హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్న సంపత్, శనివారం సాయంత్రం చాతి నొప్పితో అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. వెంటనే మాదాపూర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినా, వైద్యులు అప్పటికే ఆయన మృతి చెందినట్టు తెలిపారు. భార్య సంధ్య, కూతురు లక్ష్మీ ప్రసన్నను తల్లడిల్లేలా చేసిన ఈ అఘటన, కుటుంబాన్ని తీవ్ర విషాదంలో ముంచేసింది. ఈ తరుణంలో సంపత్ కళ్ళు దానం చేయాలన్న ఆలోచనను కుటుంబానికి బంధువులు సారయ్య, వెంకటరమణ దంపతులు కల్పించారు. వారి సూచన మేరకు స్పందించిన కుటుంబం, సదాశయ ఫౌండేషన్ సహకారంతో ఆదివారం ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్‌కు నేత్రాలను అందజేసింది. టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ నేత్రాలను సేకరించారు. ఇంటి పెద్దని కోల్పోయిన బాధలోనూ, మరో ఇద్దరికి చూపులు ప్రసాదించగలిగే స్థాయికి ఆదర్శంగా నిలిచిన సంపత్ కుటుంబాన్ని సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షుడు సాన.రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక.రమేష్ తదితరులు ప్రశంసించారు. సంపత్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ ఘటన మానవత్వానికి అద్దం పట్టేలా నిలిచింది. మరణం అనంతరం కూడా మరో జీవితంలో వెలుగునిచ్చే నేత్రదానం వంటి సత్సంకల్పాలు మరెందరోకి స్ఫూర్తిగా మారాలని ఆశిద్దాం.

# మృతురాలి కూతురికి ఆర్థిక సాయం

**చొప్పదండి ,ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి):** లక్షెట్టిపేట మండలం దొనబండ గ్రామానికి చెందిన పరాంకుశం శారద (కాట్నపల్లి ఆడబిడ్డ) అనారోగ్యంతో మృతి చెందారు.కాగా అనాథగా మారిన మృతురాలి కూతురుకి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాసరెడ్డి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్ కొత్తూరి మహేష్, డైరెక్టర్ చుప్ప శ్రీనివాస్,గాజంగి రాములు, కట్టెకోల లక్ష్మణ్, బండారి ఆంజనేయులు, బండారి దేవేందర్, పిట్టల మహేష్, కట్టెకోల అనిల్, ఈసారపు అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా చొప్పదండి బాలికల పాఠశాల వార్షికోత్సవం

**చొప్పదండి, ఏప్రిల్ 20 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షితులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మంజుల లు అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను చేరాలన్నారు. విద్యార్థులు ఇష్టపడి చదివి మంచి మార్కులు సాధించేందుకు కృషి చేయాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలనుఅభినందించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులుజంగంశ్రీనివాస్ పాఠశాల వార్షిక నివేదికను సమర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన మార్కెట్ చైర్మన్

**చొప్పదండి, ఏప్రిల్ 20 ( ప్రజా జ్యోతి):** మండలంలోని కాట్నపల్లి, సాంబయ్యపల్లె, గుమ్లాపూర్, మంగళపల్లి గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ఆదివారం మార్కెట్ ఛైర్మన్ కొత్తూరి మహేష్ ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కొండగట్టు ఉత్సవ కమిటీ ఛైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, మార్కెట్ డైరెక్టర్లు చుప్ప శ్రీనివాస్, కొత్తపల్లి నవీన్, నాయకులు గాజంగి రాములు, కట్టెకోల లక్ష్మణ్ , బత్తుల లక్ష్మీనారాయణ, బండారి ఆంజనేయులు, కట్టెకోల శ్రీనివాస్, లింగంపల్లి మల్లయ్య, కోలపురి శ్రీకాంత్, పెరుక శ్రీనివాస్, కాల్వ అనిల్, లింగంపల్లి దేవదాస్, ఉదారం వేణు, మాచర్ల జగన్, వెల్మ కృష్ణారెడ్డి, చీకటి స్వామి తదితరులు పాల్గొన్నారు.



# మనుషుల్లో దేవుడిగా జన్మించి%ా% మానవత్వపు పరిమళాలను విశ్వవ్యాపితం చేసిన ఏసు క్రీస్తు


**జగిత్యాల టౌన్,ఏప్రిల్ 20,(ప్రజాజ్యోతి):**
గుడ్‌ఫ్రైడే తరువాత వచ్చే ఆదివారం రోజు క్రైస్తవులకు ఎంతో పవిత్రమైన దినం. శిలువవేయబడి సమాధి చేయబడిన క్రీస్తు పునరుజ్జీవితుడై తిరిగివచ్చిన ఈ ఆదివారం రోజును ఈస్టర్ పండుగగా జరుపుకుంటారు.శాంతి స్థాపన, తోటివారి పట్ల దయ, ప్రజల మధ్య ప్రేమ మానవాళి సంక్షేమం కోసం క్రీస్తు పునరుత్థానం పొందిన రోజు ఈస్టర్.సత్యం గొప్పతనాన్ని వివరించేందుకు క్రీస్తు తిరిగి జన్మించిన పర్వదినం.ఏసుప్రభువు తన పునర్జీవం ద్వారా మనలో మార్పును ఆశిస్తూ,ఆ మార్పు మన జీవితాలను సన్మార్గంలో నడిపించాలని అశిస్తున్నాము అని అన్నారు.క్రిస్ట్ చర్చ్ జగిత్యాల నుండి ఈస్టర్ పండగను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఇందులో భాగంగా దైవ జనులు



జాకారయ్య, విలియం బైబిల్ నుండి ప్రశాంగించారు యూత్ చక్కని గీతాలను ఆలపించారు.ఈ కార్యక్రమంలో దినకర్, జాన్ విక్లెఫ్, కిరణ్,దిలీప్,మధుకర్, జగిత్యాల మండలం క్రిస్టియన్ అసోసియేషన్ పాస్టర్స్ అలాగే యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

**పిఆర్‌టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ**




**జగిత్యాల టౌన్,ఏప్రిల్20,(ప్రజజ్యోతి):**
ప్రభుత్వ పాఠశాలలో బలోపేతానికి ప్రతి ఒక్క ఉపాధ్యాయులు కృషి చేయాలని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు యల్ల అమర్నాథ్ రెడ్డి కోరారు జగిత్యాల రూరల్ మండలం ఎం పీ పీ ఎస్ గుట్రాజ్ పల్లె లో పని చేస్తూ పదవి విరమణ పొందు తున్న బుర్ర గంగాధర్ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు పదవి విరమణ సన్మాన మహోత్సవానికి ముఖ్యఅతిథిలుగా హాజరై వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలకు పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి ఉపాధ్యాయులంతా అంకితభావంతో పనిచేయాలి అందుకు ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందించాలని వారన్నారు ఉద్యోగ ఉపాధ్యాయుల్లో ఉన్న అభద్రతాభావాన్ని తొలగిస్తూ పెండింగ్లో ఉన్న సమస్యల వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలి గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని వారు అభినందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంగాధర్ 29 సంవత్సరాల ఉద్యోగ జీవితంలో ఎంతోమంది విద్యార్థులను ఉత్తములు గా తీర్చిదిద్దారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేంద్రప్రసాద్ మండల విద్యాధికారి గాయత్రి మాజీ సర్పంచ్ బాల ముకుంద డి సి ఈ బి సెక్రెటరీ మురళీ మోహన్ చారి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




## జగిత్యాల అల్ఫోర్స్ ఐఐటి అకాడమీలో జాతీయస్థాయి అత్యుత్తమ పర్సంటైలను సాధించిన విద్యార్థులను అభినందించిన అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి




**జగిత్యాల టౌన్, ఏప్రిల్20, (ప్రజజ్యోతి):**
జగిత్యాల పట్టణంలోని అల్ఫోర్స్ విద్య సంస్థల లో విద్యను అభ్యసించి జాతీయ స్థాయిలో ర్యాంక్లను పొందున విద్యార్థులను అభినదించిన అల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థులకు అత్యుత్తమ విద్య అందించడమే లక్ష్యంగా అల్ఫోర్స్ విద్యాసంస్థలు నిరంతరం కృషి చేస్తున్నాయని మరియు ప్రతిష్టాత్మక పరీక్షలకు ప్రత్యేకమైన ప్రణాళికను రూపొందిస్తూ వాటిని చక్కగా అమలుపరుస్తూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తున్నామని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్త బస్టాండ్ సమీపంలోని అల్ఫోర్స్ ఐఐటి అకాడమీ లో ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిన్న ప్రకటించిన ఐఐటి -జేఈఈ( మెయిన్) ఫలితాల్లో జగిత్యాలలోని అల్ఫోర్స్ ఐఐటి అకాడమీకి చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరచడమే కాకుండా జాతీయ స్థాయిలో ప్రశంసనీయమైన పర్సంటైలతో జయకేతనం ఎగురవేయడం జగిత్యాల జిల్లాకే గర్వకారణమని చెప్పారు.
1. ఈ అంకిత్ సాయి-99.81 2. డి గోపిక హర్షిత -97.41, 3. ఏ. మధు - 95.24, 4. జి సాకేత్-94.25,5. పి. వర్షిత్ - 93.07, 6.కే. గ్లాడిస్-80.970,7.ఆర్. లహరిక- 85.645, 8. ఎస్ శివాని-84.056, 9. భార్గవి-84.056 ఈ క్రమంలో అత్యుత్తమ పర్సంటైలను సాధించిన విద్యార్థులకు పుష్పగుచాల ను అందజేసి భవిష్యత్తులో నిర్వహించబోయే ఐఐటి-జెఈఈ (అడ్వాన్స్) పరీక్షలో సైతం సంచలన ఫలితాలు నమోదు చేయాలని ఆకాంక్షించారు.కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులు విద్యార్థులను జాతీయస్థాయిలో మెరుగుపరిచేదేందుకు అహర్ని శలు కృషి చేస్తున్న నరేందర్ రెడ్డి ని ప్రత్యేకంగా అభినందిస్తూ, విద్యా విధానాలు చాలా గొప్పనైనవని ప్రశంసించారు ఈ వివిధ క్యాంపస్ల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




# ధాన్యం కొనుగోలు కేంద్రాల ఆకస్మిక తనిఖీ

**కొడిమ్యాల,ఏప్రిల్20,(ప్రజాజ్యోతి):**



మండలంలోని డబ్బు తిమ్మయపల్లి,రాంసాగర్ గ్రామాలలో సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిదాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత,మండల కేంద్రంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రఘువరన్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని,తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లుకు తరలించాలని సూచించారు.తూకం వివరాలను వెనువెంటనే ఆన్లైన్ లో నమోదు చేయాలని ఆదేశించారు.వారి వెంట ఆర్డీవో మధుసూదన్, డిప్యూటీ తహశీల్దార్ కిరణ్,ఆర్ఐ కరుణాకర్,ఇంచార్జి ఏపియం అంకం పద్మ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో పునరుత్థాన దినోత్సవం



**ఎల్లారెడ్డిపేటఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి):**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఐపీసీ యంగ్ హోలీ టీమ్ ఆధ్వర్యంలో క్రైస్తవులు.. ఏసుక్రీస్తు పునరుత్థాన దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.. ఎల్లారెడ్డిపేట ఇండిపెండెంట్ పెంతకోస్తు చర్చి పాస్టర్ డేవిడ్ రాజ్ వాక్యోపదేశం చేశారు.. ఏసుక్రీస్తు ప్రభువు ప్రపంచ మానవాళి కోసం తన ప్రాణాలు అర్పించి తిరిగి మరణం గెలిచి లేచారని ఆ పునరుత్థానాన్ని విశ్వసించిన వారందరూ పరలోకం వెళ్తారని తెలిపారు. భారీ సంఖ్యలో హాజరైన క్రైస్తవ భక్తులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.. అనంతరం చిన్నారులు ఆలపించిన గీతాలు నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి.. క్రైస్తవ్యం అంటే మతం కాదని ఏసుక్రీస్తు చూపిన ఒక మంచి మార్గమని పాస్టర్ డేవిడ్ రాజ్ పేర్కొన్నారు.. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో క్రైస్తవులు హాజరయ్యారు.

# జమ్మికుంటలో ఘనంగా ఈస్టర్ వేడుకలు



**జమ్మికుంట, ఏప్రిల్ 20( ప్రజాజ్యోతి ):**: ఏసుక్రీస్తు సిలువలో మరణించి మూడు రోజులకు సజీవుడుగా తిరిగి లేచి పునరుద్ధానవంతుడు లోక రక్షకుడు ఏసుప్రభు అని పాస్టర్ జోజి అన్నారు.. జమ్మికుంట మున్సిపాలీ పరిధిలోని మారుతి నగర్ లో.. గెస్సమనే ప్రార్థన మందిరంలో ఘనంగా ఈస్టర్ పండగ వేడుకలను కరుణపురం పాస్టర్ జోజి బ్రదర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. ఆదివారం ప్రార్థన మందిరములోని క్రైస్తవ సహోదరి సహోదరి మనలు వేకువ జామున ఉదయకాల సమయమున ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.. ఈ సందర్భంగా పాస్టర్ జోజి వాక్యాల ద్వారా మాట్లాడుతూ ఏసుక్రీస్తు లోక పాపముల నిమిత్తము తనను తాను సిలువలో మరణించిన తిరిగి మూడు రోజుల తర్వాత ఏసుక్రీస్తు తిరిగి పునరుద్దానుడిగా ఈస్టర్ పర్వదినాన్ని క్రైస్తవ సహోదరి ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు.. అలాగే ఏసుక్రీస్తు లోక రక్షకుడికి మరణము లేదని పేర్కొన్నారు.. ఈ సందర్భంగా క్రైస్తవ సహోదరి సహోదరి మనులు, సంగీత సాహత్యాలతో ప్రత్యేక ప్రార్థనలు, పాటలు పాటలు పాడారు.. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు ఇల్లందుల భద్రయ్య, వరి కొప్పుల కొండయ్య, విరవరపు రామనాథం, ఎర్ర సారయ్య, రమేష్ , గుల్లి కుమార్, సమ్మయ్య, గుల్లి పెద్ద మల్లయ్య, గుల్లి సతీష్, మోలుగురు మొగిలి, రాజేందర్, బర్నబా లతో మందిరంలోని మహిళా సహోదరీ సహోదరి మనులు చిన్నపిల్లలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడు ఆరే మల్లారెడ్డి పదవి విరమణ సన్మాన మహోత్సవం

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 20:** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన ఆరే మల్లారెడ్డి పందిళ్ళ గ్రామంలో గల జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందారు ఈయనని ఆదివారం రోజున ఏర్పాటు చేసిన సమావేశంలో శాలువా పూలమాలలతో తోటి ఉపాధ్యాయులు కుటుంబీకులు బంధుమిత్రులు ఆదివారం రోజున ఘనంగా సత్కరించారు ఈయన ఉపాధ్యాయుడిగా చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో టిఆర్టియు అధ్యక్ష కార్యదర్శులు ముంజాల హరికృష్ణ గౌడ్, కదారి నవీన్ రాష్ట్ర నాయకులు పులి శ్రీనివాసరెడ్డి నాయకులు మోత్కూరి నారాయణ మూల రమణారెడ్డి పెద్దిరెడ్డి వీరారెడ్డి మహేందర్ రెడ్డి జిన్న సతీష్ ఉపాధ్యాయ బృందం బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# ఉషన్న పల్లె పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం
# ప్రభుత్వ పాఠశాలలో నే అన్ని సౌకర్యాలతో విద్య బోధన

**-మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్**

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 20:** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఊసన్న పల్లె గ్రామంలో నీ ఆంగ్ల మధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే అన్ని సౌకర్యాలతో విద్యాబోధన చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చదివించాలని ఆయన సూచించారు పాఠశాలకు ఎక్కువ రోజులు వచ్చి పరీక్షల్లో ఎక్కువ మార్కులు సంపాదించిన పదిమంది విద్యార్థులకు ఆయన ప్రశంస పత్రాలను అందజేశారు విద్యార్థులు చేసిన పాలు సాంస్కృతిక కార్యక్రమాలు సూపర్లను ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉపాధ్యాయుడు కేతుపల్లి నరసింహారెడ్డి ప్రధానోపాధ్యాయుడు సమ్మయ్య ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్ కరుణ శ్రీ కొంకటి శ్రీవాణి బండారి స్రవంతి డ్యాన్స్ మాస్టర్ దాసరి శ్రీనివాస్ కొమ్ము నరేష్ పెండ్లి స్వరూప ముసుకు మధుకర్ తదితరులు పాల్గొన్నారు.




# దేశం పరువు తీయడం రాహుల్‌కు అలవాటే

**- రాహుల్ ఓ రాజకీయ అజ్ఞాని.. - బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్**



**జగిత్యాల, ఏప్రిల్ 20, (ప్రజాజ్యోతి):** అమెరికా అధ్యక్షుడు దోనాల్డ్ ట్రంప్ సుంకాలు విధిస్తే నరేంద్ర మోదీ తలదించుకుని వచ్చారని ఆయన స్థానంలో నెహ్రూ ఉంటే ఆ పని చేసేవాడు కాదని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు భారతదేశ ఔన్నత్యాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని భారత సమాజానికి రాహుల్ వెంటనే క్షమాపణలు చెప్పాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ డిమాండ్ చేశారు. ఆదివారం జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ ప్రతిష్టను దిగజార్చే విధంగా మాట్లాడడం రాహుల్ కు అలవాటేనని గతంలో కూడా విదేశీ గడ్డపై ఎన్నో సార్లు దేశానికి వ్యతిరేకంగా మాట్లాడి భారతదేశంలో ఎవరికి రక్షణ లేదని హిందూ దేవిదేవతలు హింసావాదులని అందుకే వారి చేతుల్లో మారణాయుధాలైన శంఖు, చక్రం, గదా, త్రిషూలం లాంటి ఆయుధాలు ఉంటాయని మాట్లాడి పరువు తీశారన్నారు. నరేంద్ర మోదీ భారత్ మాతాకీ జై అంటాడు అని అసలు భరతమాత అంటే ఎవరు అసలు భారతమాత ఉందా అని ప్రశ్నించిన రాజకీయ అజ్ఞాని రాహుల్ అని అన్నారు. భారతమాత అంటే ఎవరని నూట నలభై కోట్ల ప్రజానీకాన్ని ప్రశ్నించిన రాహుల్ గాంధీ సోనియా గాంధీని అవమానించినట్లేనని అన్నారు. రాహుల్ గాంధీకి మన విదేశాంగ విధానంపై దేశ చరిత్రపై ఎలాంటి అవగాహన లేదని ట్రంపు మోడీని సంబోధిస్తూ ప్రపంచ వేదికపై మోది మా పెద్దన్న అని మాట్లాడిన వ్యాఖ్యలు ప్రపంచ వేదికపై కొంతమంది దేశాధ్యక్షులు నరేంద్ర మోడీకి పాదాభివందనం చేసిన విషయం రాహుల్ గుర్తు తెచ్చుకోవాలని అన్నారు. నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడే కమ్యూనిస్టు సోవియట్ చైనాతో అంటకాగడం వల్లే అమెరికా భారత్ కు దూరమై పాకిస్తాన్ కు అండగా నిలిచింది అన్నారు. నెహ్రూ కాలంలో చైనా టిబెట్టును ఆక్రమించుకోవడాన్ని సమర్థించి మరోవైపు దలైలామాకు భారత్లో ఆశ్రయం ఇవ్వడాన్ని ఆగ్రహించిన చైనా భారతదేశం మీద దండయాత్ర చేసి లడక్ లోని అక్సాయిచిన్ ప్రాంతాన్ని ఆక్రమించుకుందని నెహ్రూ వైఫల్యం వల్లనే చైనాతో జరిగిన యుద్ధంలో భారత్ ఓటమిపాలు అయిందని అంతేకాకుండా మన భూభాగాన్ని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ మోడీ వైఫల్యం వల్లనే చైనా మన భారత భూభాగాన్ని ఆక్రమించిందని అందమైన అబద్ధాలు చెప్పుతూ దేశ పరువు తీస్తున్న రాజకీయ పరిపక్వతలేని రాజకీయ అజ్ఞాని రాహుల్ అని అందుకే కాంగ్రెస్ ముక్త్ భారత్ అనే నినాదంతో ముందుకెళ్లి భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలని దీనికోసం అందరం ఏకం అవ్వాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నలువాల తిరుపతి, జిల్లా కోశాధికారి సుంకేటి దశరథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాగవెల్లి కుటుంబాన్ని పరామర్శించిన ఓసీపీ-1 ప్రాజెక్టు ఆఫీసర్



**రామగిరి, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి) :** ఆర్జీ-3 టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు, సెంటినరి కాలనీకి చెందిన అడ్రియాల విటీసీ ఓవర్ మెన్ నాగవెల్లి సాంబయ్య మాతృమూర్తి గట్టమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని ఓసీపీ-1 ప్రాజెక్టు ఆఫీసర్ జంగేటి రాజశేఖర్ ఆదివారం పరామర్శించారు. హనుమకొండ జిల్లా వేలేరు మండలం ఎర్రబెల్లి గ్రామంలో ఆయన కుటుంబ సభ్యులుకుమారులు నాగవెల్లి మొగులయ్య, సాంబయ్య, రుద్రయ్య, రవీందర్ లను సీనియర్ జర్నలిస్ట్ పివి రావు, సూదుల ఐలయ్య, తన్నీరు ప్రదీప్, పుట్ట రాజయ్య పరామర్శించారు.

# అంబేద్కర్ చౌరస్తా వద్ద వాహనాల తనిఖీ



**చొప్పదండి ,ఏప్రిల్ 20 ( ప్రజాజ్యోతి):** చొప్పదండిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎస్ఐ మామిడాల సురేందర్ ఆధ్వర్యంలో ఆదివారం వాహనాల తనిఖీ చేశారు. నంబర్ లేని వాహనాలను స్వాధీనం చేసుకుని ట్రిపుల్ రైడింగ్ చేస్తున్న వారిని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన వారిపై కేసులు నమోదు చేశారు. ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించే వారిపై చట్టరీత్యా తగిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్ ఐ హెచ్చరించారు.

# తల్లిని ఇంట్లోంచి గెంటేసిన కొడుకు

**- సీనియర్ సిటిజేన్స్ జిల్లా అధ్యక్షుడు**

**హరి ఆశోక్ కుమార్ ఆశ్రయించినచిన్నమ్మ**



**ధర్మపురి (ఏప్రిల్ 20)ప్రజా జ్యోతి :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్తంభంపల్లి గ్రామానికి చెందిన లవంగ చిన్నమ్మ అనే వృద్ధురాలిని ఆమె ఏకైక కొడుకు గోవర్ధన్ ఆమె స్వంత ఇంటి నుంచి తిట్టి,కొట్టి గెంటి వేసి చంపుతానని బెదిరించడం తో శనివారం జిల్లా సీనియర్ సిటిజేన్స్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ను ఆశ్రయించింది. ధీంతో ఆ వృద్ధురాలి తరపున హరి ఆశోక్ కుమార్ జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ కు ఫిర్యాదు చేస్తూ గత 8 ఫిబ్రవరి 2025 న సీ/667/24 న వయో వృద్ధుల సంరక్షణ చట్టం కింద ఆర్డీవో జారీచేసిన ఉత్తర్వులు పాటించని కొడుకు లవంగ గోవర్ధన్ కు సంరక్షణ చట్టం సెక్షన్ 24 ప్రకారం 3 మాసాల జైలు శిక్ష తోపాటుజరిమానా విధించి వృద్ధురాలు వంగచిన్నమ్మకు ఆమెఇంటిలోనేని వసించడానికి, ఆమెకుపోషణ, వైద్యఖర్చులు కొడుకు నుంచి ఇప్పించాలని, వ్యవసాయ పట్టా భూమి సాగు చేసుకునే విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని వినతిపత్రం సమర్పించారు. ఈ మేరకు తగు చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ హామీ ఇచ్చారు. వృద్ధురాలి వెంట సీనియర్ సిటిజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,ఉపాధ్యక్షుడు పి సి హన్మంత్ రెడ్డి,సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్,ఆర్గనైజింగ్ కార్యదర్శి కే సత్యనారాయణ,డివిజన్ అధ్యక్షుడు బి రాజేశ్వర్ తదితరులున్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

-ఎమ్మెల్యే విజయ రమణారావు

**సుల్తానాబాద్ ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) :**
కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వ్యవసాయ రంగానికి ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తున్నాయని, సమాజంలో రైతులకు కూడా గౌరవం పెరిగిందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సుల్తానాబాద్ మండలం కనుకుల, రాముని పల్లె, రేగడి మద్దికుంట, అల్లీపూర్ గ్రామాల్లో ఆదివారం సింగిల్ విండో, ఐకెపి ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. సెంటర్లలో ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు వచ్చినా తనకు తెలియజేయాలని, వెంటనే తగు చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఎలాంటి కటింగ్ లు లేకుండా వడ్ల కొనుగోలు కు పగడ్బందీ ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నట్టు చెప్పారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటినుండి ప్రస్తుతం నాలుగో సారి కటింగ్లు లేకుండా కొనుగోలు జరుగుతున్నట్టు చెప్పారు. వడ్ల సెంటర్లలో ఇలాంటి అవినీతి వ్యవహారాలు జరగకుండా ఎప్పటికప్పుడు తాను డేగ కళ్ళతో పర్యవేక్షణ చేస్తానని చెప్పారు. గతంలో బీఆర్ఎస్ పాలనలో కటింగ్ ల పేరిట రైతులను నిలువునా ముంచారని ఆవేదన వ్యక్తం చేశారు. సెంటర్లోకి ధాన్యం తీసుకువచ్చి తక్ పట్టీలను పొంది రైతులు నిరంధిగా ఉండవచ్చని, 48 గంటల్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ



అవుతాయని ఎమ్మెల్యే చెప్పారు. రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్ వంటి సంక్షేమ పథకాల వల్ల రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లి విరుస్తోందని చెప్పారు.ఈ సారి కూడా సన్న వడ్లకు బోనస్ అందిస్తామని చెప్పారు. గత సీజన్లో సన్న వడ్ల బోనస్ రాష్ట్ర మొత్తం మీద ప్రభుత్వం రైతులకు రూ .1234 కోట్లు అందించగా, అందులో ఒక్క పెద్దపల్లి నియోజకవర్గంలోనే అత్యధికంగా రూ.86.48 కోట్లు బోనస్ ను రైతులు పొందారని చెప్పారు.ఈ కార్యక్రమంలో లైబ్రరీ సంస్థ జిల్లా చైర్మన్ అన్నయ్య గౌడ్, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్లు, సీఈవోలు, ఐకెపి అధికారులు, మహిళా గ్రూప్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్' ని నిలిపివేయండి

**సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనం లేని సాంబశివరావు**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి),** ఏప్రిల్ 20: నక్సల్స్ సమస్యను శాంతిభద్రతల సమస్యగా చూసినంత అమిత్ షా చెప్పినట్లు 2026 మార్చి చివరికే కాకుండా మరో వందేళ్లకు కూడా సమగ్ర పరిష్కారం చేయడం ప్రభుత్వాలకు సాధ్యం కాదనీ, దాన్ని రాజకీయ, ఆర్థిక, సామాజిక సమస్యగా గుర్తించితేనే సరైన పరిష్కారం లభిస్తుందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు పేర్కొన్నారు. ఆదివారం ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని బద్దం ఎల్లారెడ్డి భవన్లో ఏర్పాటుచేసిన బహిరంగ సభకు ఆయన హాజరై మాట్లాడారు.ఆదివాసీల పై మారణకాండను ఆపాలనీ, ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదాని, అంబానీ వంటి బడా కార్పొరేట్లకు అడవుల్లోని ఖనిజ సంపద అప్పగించే లక్ష్యంతో ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసుల పై, మావోయిస్టుల పై దారుణ మారణకాండకు కేంద్ర ప్రభుత్వం ఒడిగట్టడాన్ని ఆయన ఖండించారు. రాజ్యాంగం ప్రకారం నడవాల్సిన ప్రభుత్వాలు చట్ట విరుద్ధంగా బూటకపు ఎన్కౌంటర్లకు పాల్పడడం దుర్మార్గమన్నారు. ఆరోపించారు. అందుకే ఎన్ని రాజకీయ విభేదాలు ఉన్నా, కేంద్ర ప్రభుత్వ ఫాసిస్టు పోకడలకు వ్యతిరేకంగా వామపక్షాలే కాకుండా కలిసి వచ్చే ప్రజాస్వామిక శక్తులను కలుపుకొని విశాల ఐక్య ఉద్యమాన్ని నిర్మిద్దామని పిలుపు నిచ్చారు. పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్ మాట్లాడుతూ ఈ కగార్ మారణకాండకు అదాని, అంబాని వంటి కార్పొరేట్లే ప్రధాన కారకులనీ, వారి అజ్ఞలను మోడీ సర్కార్ అనుసరిస్తున్నదని ఆరోపించారు. ప్రభుత్వ పరిశ్రమల్ని కార్పొరేట్లకు అప్పగిస్తున్నట్లే, రైతుల్ని, కార్మికులను కార్పొరేట్లకు బానిసలుగా చేయడానికి నల్ల చట్టాల్ని తెస్తున్నట్లే, అడవుల్ని, అటవీ ఖనిజ సంపదను కూడా బడా కార్పొరేట్లకు అప్పగించే లక్ష్యంతోనే "ఆపరేషన్ కగార్" తెచ్చారన్నారు.ఈ మారణకాండను నిలువరించడానికి విశాల ప్రజాస్వామిక ఉద్యమమే శరణ్యం అన్నారు. వీక్షణం ఎడిటర్ వేణుగోపాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కగార్ దాడులకు వ్యతిరేకంగా విశాల ఐక్య ఉద్యమాల అవసరం చాలా పెరిగిందని అన్నారు. మోదీ ప్రభుత్వం ఆదివాసీలపై సాగిస్తున్న హత్యకాండ, ఉపా పేరుతో ప్రజాతంత్ర శక్తుల అణచివేత, బెయిల్ లేని నిర్బంధం వంటి మోదీ ప్రభుత్వ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా విశాల ఐక్య పోరాటాలకు సీపీఎం పార్టీ కలిసి నడుస్తుందని చెప్పారు.ఆదివాసులపై సైనిక బలగాల దాడులు ఆపాలని, ఆపరేషన్ కగార్ నిలిపి వేయాలని తీర్మానించిన ఈ సభలో ప్రముఖ రైతు నాయకులు ముదిమడుగుల మల్లన్న, ఎరుకల రాజన్న, ప్రముఖ పాత్రికేయులు సీపెల్లి రాజేశం, సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు మార్వల్ దుర్గం నగేష్, శ్రీపతి గోపాల్, రామిళ్ళ బాపు, ప్రజా ఫ్లాంట్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమరయ్య, మేర సంఘం జే ఏ సి జిల్లా న కన్వీనర్ గూడూరు లవన్ కుమార్ , నేతకాని సంఘం నాయకులు చందనగిరి శివప్రసాద్, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నాయకులు సిపిఐ ఎంఎల్. న్యూ డెమోక్రసీ నాయకులు ఎమ్.సీ.పీ.ఐ. ఎం.సి.పి.ఐ.(యు) నాయకులు, సిపిఐ ఎం.ఎల్. రెడ్ ఫ్లాగ్ నాయకులు మరీదు ప్రసాద్, సీఎల్సీ నాయకులు, విరసం రాష్ట్ర నాయకులు మానవ హక్కుల సంఘం నాయకులు, తెలంగాణ నిర్బంధ వ్యతిరేక వేదిక నాయకులు తదితరులు పాల్గొని ప్రసంగాలు చేశారు.

# బాధిత కుటుంబానికి చేయూత

**కొనరావుపేట:ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి):** మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన నీరటి రాములు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో




మృతి చెందన కుటుంబానికి వేములవాడ నియోజక వర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనర్సింహారావ్ గారు 50%న్ద్ర% ల బియ్యాన్ని అందజేయగా స్థానిక నాయకులు ఇవ్వడం జరిగింది మృతుని కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా తోడుంటుందని అన్నారు అలాగే పార్టీ స్థాపించినప్పటి నుండీ ఇప్పటి వరకు పార్టీకి చేసిన సేవలని స్మరిస్తూ గుర్తు చేశారు అనంతరం నీరటి రాములు కుటుంబానికి సుద్దాల %దీ=ూ% పార్టీ నాయకులు తమవంతుగా కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు గ్రామ శాఖ అధ్యక్షులు వంగాల శ్రీనివాస్ 1000/- కాశవేణి మహేష్ 1000/- అలవాల నాగరాజు 1000/- కచ్చకాయల మహేష్ 1000/- మాసం సుమన్ 1000/- దొబ్బల పెద్ద కాంతయ్య 500/- ఉప్పుల ఆంజనేయులు 50%న్ద్ర% ల బియ్యం కాశవేణి మహేష్ పాక్స్ వైస్ చైర్మన్ 1000/- కుంటేల్లి నాగరాజు 1000/సింగిల్ విండో మాజీ చైర్మన్ కాదాసు అంజయ్య 500/- కోరవేణి రవి 500/-బుర్ర మల్లేశం 500/- మృతుని కుటుంబానికి అందజేశారు

# నేడు నిర్వహించే ప్రజావాణి రద్దు



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), ఏప్రియల్ 20:** పెద్దపల్లి కలెక్టరేట్ లొ నేడు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూభారతి కొత్త ఆర్ఓఆర్ రెవిన్యూ చట్టం అమలు నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నందున, అధికారులంతా ఆ సదస్సులకు హాజరు కావలసిన ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు తెలిపారు.

# సీఎస్సై చర్చి ఆధ్వర్యంలో ఘనంగా రన్ ఫర్ జీసస్




**లక్సెట్టిపేట ఏప్రిల్19(**
ఏసుక్రీస్తు పాపుల కొరకు మరణించి పునరుత్తానుడై తిరిగి మూడవ దినము సమాధి గెలిచి లేచి లోకానికి శాంతి మార్గాన్ని చూపుతారని శనివారం సీఎస్సై చర్చి ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ ఘనంగా నిర్వహించారు ఈ ర్యాలీ పట్టణంలోని బేతేలు దర్శన సంఘం చర్చి నుండి మొదలై మెయిన్ రోడ్డునుంచి ఉత్కూర్ అంబేద్కర్ చౌక్ మీదుగా పాత బస్టాండ్ నుండి సీఎస్సై చర్చి వరకు సాగింది ఈ ర్యాలీని పాస్టర్ రత్నయ్య జెండా ఊపి ప్రారంభించగా సీఎస్సై పాస్టర్ డేవిడ్ పాల్ ప్రార్థన చేసి ముగించారు ర్యాలీతో పాల్గొన్నా వారికి తర్లి విజయ్ కుమార్ టిఫిన్ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పాస్టర్లు బొద్దు రవి జోసెఫ్, సేతు, భాస్కర్ , కమలాకర్, సీఎస్సై సంఘ పెద్దలు నక్క దేవనందం, మామిడి ప్రసాద్, దార జోసెఫ్, బిల్లమ్ మనోహర్, పాల్సన్ యువకులు పెద్దలు పిల్లలు బారి ఎత్తున పాల్గొన్నారు.